ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 28.01.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వం అనుసరిస్తున్న సమర్థవంతమైన విధానాల వల్ల దేశంలో వ్యవసాయ ఉత్పత్తి వేగంగా పేరుగుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు , పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ఈ రోజు ప్రసంగించారు.
2. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ఈ ఉదయం విమానం కూలిన ఘటనలో మరణించారు.
3. దేశంలో విమానాల తయారీ ఈకో సిస్టంను అభివృద్ధి చేయడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోందని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు అన్నారు.
4. భారత న్యూజీలాండ్ జట్ల మధ్య నాలుగవ టీ 20 మ్యాచ్ ఈ రోజు విశాఖపట్నంలో జరుగుతుంది.

**PREZ PARL ADDRESS EARLY:**

ప్రభుత్వంలోని దృఢమైన విధానాలు కార్యక్రమాల వల్ల దేశంలో వ్యవసాయ ఉత్పత్తి వేగంగా పెరిగిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. బడ్జెట్ సమావేశాల తొలి రోజున పార్లమెంటు రెండు సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తూ , ఆహార ధాన్యాలు ఉద్యానవన పంటల ఉత్పత్తి చరిత్రాత్మక స్థాయికి చేరిందని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఇప్పటివరకు వెనుకబడి ఉన్న పంటల ఉత్పత్తిని కూడా పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె అన్నారు. వంట నూనెలు , నూనెగింజలు పప్పుధాన్యాలపై జాతీయ మిషన్ల ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించడమే ప్రభుత్వ ఉద్దేశమని రాష్ట్రపతి తెలిపారు. ఈ రంగాల్లో దేశం స్వావలంబన దిశగా ముందుకు సాగుతోందని ఆమె పేర్కొన్నారు.

ఈ దశాబ్దం చివరికి 500 గిగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్య లక్ష్యాన్ని భారత్ తప్పకుండా సాధిస్తుందనే నమ్మకాన్ని రాష్ట్రపతి వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలలో ఈశాన్య ప్రాంతంలో 70 వేల 200 కిలో మీటర్ల జాతీయ రహదారులు నిర్మించారని ఆమె తెలిపారు. దీని వల్ల దూర ప్రాంతాలు , కొండ ప్రాంతాలు, గిరిజన సరిహద్దు ప్రాంతాలకు చేరుకోవడం మరింత సులభమైందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అభివృద్ధి కోసం 'వికసిత్ భారత్ గ్రామ్ g రామ్ జీ అనే చట్టాన్ని అమలు చేసినట్లు రాష్ట్రపతి తెలిపారు. ఈ కొత్త చట్టం గ్రామాల్లో 125 రోజుల హామీ ఉపాధిని కల్పిస్తుందని ఆమె అన్నారు. అదే సమయంలో , ప్రభుత్వం దీర్ఘకాలంగా చేస్తున్న ప్రయత్నాల ఫలితంగా ఉపాధి హామీ పథకం అమలులో అవినీతి , లీకేజీలను అడ్డుకునేలా కూడా ఇది సహాయపడుతుందని చెప్పారు.

ఈ పథకం గ్రామీణ అభివృద్ధికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చి , రైతులు, పశుపోషకులు మత్స్యకారులకు కొత్త సౌకర్యాలను సృష్టిస్తుందని రాష్ట్రపతి తెలిపారు. గత 10–11 సంవత్సరాలలో భారత్ ప్రతి రంగంలో తన పునాదిని బలోపేతం చేసుకుందని , 2026 సంవత్సరం వికసిత్ భారత్ దిశగా ప్రయాణానికి ఒక ముఖ్యమైన ఆధార సంవత్సరమని ఆమె అన్నారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. రేపు ఆర్థిక సర్వేను సభలో ప్రవేశపెడతారు. కేంద్ర బడ్జెట్‌ను ఆదివారం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ సమావేశాల తొలి విడత ఈరోజు నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతుంది. రెండో విడత మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహిస్తారు. బడ్జెట్ సమావేశాలలో మొత్తం 30 సార్లు సభ సమావేశమవుతుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందుగా, కేంద్ర ప్రభుత్వం నిన్న న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. రాజ్యసభలో సభా నాయకుడు జేపీ నడ్డా, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్‌వాల్ డాక్టర్ ఎల్ మురుగన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం

మీడియాతో మాట్లాడిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, బడ్జెట్ సమావేశాల తొలి భాగంలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుందని, అనంతరం రెండు సభల్లో బడ్జెట్‌పై చర్చ జరుగుతుందని తెలిపారు. సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలూ సహకరించాలని ఆయన కోరారు.

NSD

**AIR WATER – AMENDMENTS**:

గాలి నీటి చట్టం కింద ఉన్న ఆమోద మార్గదర్శక సూత్రాలను ప్రభుత్వం సవరించింది పర్యావరణపరమైన నిబంధనల అమలు మరింత ఖచ్చితంగా జరిగేలాగాను ఆమోదాలు ఇవ్వడంలో జాప్యాలు లేకుండా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఈ సవరణలు జరిపినట్లు పర్యావరణ అటవీ వాతావరణంలో మార్పుల మంత్రిత్వ శాఖ తెలియజేస్తుంది. దీనివల్ల పర్యావరణ పాలన మరింత మెరుగు కావడంతో పాటు నిబంధనల అమలు విషయంలో జాట్ పెన్ లేకుండా చూడగలుగుతామని మంత్రిత్వ శాఖ పేర్కొంది ఈ సవరణల వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటుగా మరింత వేగంగా స్పష్టంగా సమర్థవంతంగా ప్రాజెక్టులకు ఆమోదాలు ఇచ్చే ప్రక్రియలను అమలు చేస్తామని తెలియజేస్తుంది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు దరఖాస్తు పరీక్షలు సత్కరించడంలో తోడ్పడుతారు

NSD

**FUR. REV. AJIT PAWAR PLAN CRASH**:

మహారాష్ట్ర ఉప  ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఈ ఉదయం విమానం కూలిన ప్రమాదంలో మరణించారు. మహారాష్ట్ర లోని  బారామతిలో ఈ ఉదయం విమానం కూలిపోయింది.  VSR విమానయాన సంస్థ నడిపే Learjet 45 (VT-SSK) విమానం బారామతి విమానాశ్రయంలో అత్యవసర పరిస్తితిలో క్రాష్ లాండ్ అయిందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలియచేసింది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కాక మరొక నలుగురు విమానంలో ఉన్నారు.

ఈ ప్రమాదంలో ఎవరూ సజీవంగా బయటపడలేదని అనుమానిస్తున్నారు. మరిన్ని వివరాలు అందవలసి ఉంది.

NSD

**REV. PREZ-PM PAWAR**:

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సమాచార–ప్రసారాల మంత్రి అశ్విని వైష్ణవ్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. పవార్ అకాల మరణం తీరని నష్టమని రాష్ట్రపతి సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ముఖ్యంగా సహకార రంగంలో మహారాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషికి ప్రజలు ఎన్నటికీ ఆయనను గుర్తుంచుకుంటారని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పవర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ
పవార్ మహారాష్ట్ర ప్రజల సేవలో శ్రమించి కృషి చేసిన నాయకుడిగా గౌరవం పొందారని అన్నారు. పరిపాలనా వ్యవహారాలపై ఆయనకు ఉన్న అవగాహనను, పేదలు – అణచివేతకు గురైన వారిని శక్తివంతం చేయాలనే తపనను ప్రస్తావిస్తూ, తృణమూలాలతో అనుసంధానం కలిగిన ప్రజల నాయకుడని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

NSD

**WINGS INDIA 2026:**

దేశంలో విమానాల తయారీ ఈకో సిస్టంను అభివృద్ధి చేయడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోందని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్ మోహన్ నాయుడు అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లో వింగ్స్ ఇండియా 2026ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలు సామాన్య ప్రజలు కూడా విమాన ప్రయాణం చేయడానికి వీలు కల్పించాయని పేర్కొన్నారు. దేశంలో దాదాపు 350 విమానాశ్రయాలను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, స్వదేశీ తయారీని సులభతరం చేయడానికి కృషి చేస్తోందని ఆయన అన్నారు.

దేశీయంగా విమానాలను తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని కూడా ఆయన ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఈ మెగా ఈవెంట్ నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. వింగ్స్ ఇండియా 2026 ఆసియాలోనే అతిపెద్ద పౌర విమానయాన కార్యక్రమం అని, 20 దేశాల నుండి 3 వేల మందికి పైగా వ్యాపార ప్రతినిధులు పాల్గొంటున్నారని చెప్పారు.

RNU/MSM

**VP - LALA LAJPAT RAI:**

ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ ఇవాళ పంజాబ్ కేసరి లాలా లజపత్‌రాయ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. సోషల్ మీడియా పోస్టులో, భయమేయని స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ నాయకుడైన లాలా లజపత్‌రాయ్‌ను దేశం స్మరించుకుంటూ గౌరవిస్తున్నదని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. జాతీయతా భావాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిన దూరదృష్టి గల నాయకుడు, సామాజిక సంస్కర్త, విద్యావేత్తగా లాలా లజపత్‌రాయ్‌ను ఆయన అభివర్ణించారు. భారత స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహానుభావుడని తెలిపారు. ధైర్యం, నిబద్ధతలతో కూడిన లాలా లజపత్‌రాయ్ వారసత్వం దేశానికి నిరంతరం మార్గనిర్దేశం చేస్తూనే ఉందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఇవాళ పంజాబ్ కేసరి లాలా లజపత్‌రాయ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

NSD

**SOUTH 24 PARGANAS**

పశ్చిమ బెంగాల్ లో దక్షిణ  చౌబీస్ పరగణాల  జిల్లాలోని నరేంద్రపూర్ ప్రాంతం నజీరాబాద్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో  మృతుల సంఖ్య 11కు చేరింది. ఒక వేర్ హౌజ్  లో ఈ అగ్నిప్రమాదం జరిగింది. మరో మూడు మృతదేహాలను వెలికితీయడంతో ఈ సంఖ్య పెరిగింది. 14 కుటుంబాలు గల్లంతైన వారి వివరాలతో మిస్సింగ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

NSD

**CRICKET T20:**

భారత్- న్యూజిలాండ్ మధ్య నాలుగో టీ-20 క్రికెట్ మ్యాచ్ ఈరోజు జరుగుతుంది. రాత్రి 7 గంటలకు విశాఖలోని ఏసీఏ - వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఇప్పటికే భారతజట్టు 3-0 ఆధిక్యంతో సిరీస్ ను సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్ ను కూడా గెలుచుకొని ఆధిక్యాన్ని 4-0కు పెంచుకోవాలని పట్టుదలగా ఉంది.

NSD

**PARLIAMENT ADDRESSING:**

President Droupadi Murmu has said that the government's sound policies and initiatives have led to rapid increase in agricultural production in the country. Addressing the joint sitting of both houses of Parliament today on the first day of Budget session, President Murmu said, there has been a record production of food and horticulture crops. She said the government is also working to increase the production of those crops in which the agriculture sector was lagging behind.

The President expressed confidence that India will definitely achieve the target of 500 gigawatt of renewable energy capacity by the end of this decade. She said, for employment and development in rural areas, a law named Viksit Bharat G Ram G has been enacted. She said, this new law will ensure 125 days of guaranteed employment in villages. At the same time, it will ensure stopping corruption and leakages for which the government has been making efforts since long. President Murmu said, this scheme will provide new momentum to rural development and create new facilities for the farmers, livestock farmers and fishermen.

**[(null) - 1400 PRESIDENT VIKSIT BHARAT - ]**

She said, in the last 10-11 years, India has strengthened its foundation in every sector and this year 2026 is a major base for the journey towards Viksit Bharat.

**GAURAV DP-I 28.01.2026**

**AIR WATER - AMENDMENTS**

The Government has amended Uniform Consent Guidelines under Air

and Water Acts to streamline approvals, reduce delays and strengthen environmental compliance. The Ministry of Environment, Forest and Climate Change said that the move is aimed at reducing procedural delays and strengthening environmental governance. It added that the amendments ensure faster, clearer and more efficient approval processes while maintaining environmental safeguards. These amendments also support the State Pollution Control Boards and Pollution Control Committees in processing consent applications and conducting inspections. Furthermore, the amendments also allow States and Union territories to prescribe a one-time Consent to Operate fee for a period ranging from 5 to 25 years, reducing repetitive fee collection and administrative processing. Meanwhile special provisions have been introduced for Micro and Small Enterprises located in notified industrial estates or areas.

**<><>AKSHIT/SAMARTH/1012 HRS**

**<><><>**

Maharashtra's Deputy Chief Minister Ajit Pawar has died in a plane crash at Maharashtra's Baramati this morning. The Civil Aviation Ministry informed that a Learjet 45 (VT-SSK) aircraft, operated by VSR, crash landed at Baramati airport earlier today. The Ministry added that there were five personnel on board, including the Maharashtra Deputy Chief Minister with two more personnel and two crew members. Officials said that no one on board survived the crash. Further details are awaited. President Droupadi Murmu, Prime Minister Narendra Modi, Lok Sabha Speaker Om Birla, Home Minister Amit Shah, Defence Minister Rajnath Singh and Information and Broadcasting Minister Ashwini Vaishnaw have expressed profound grief over the demise of Maharashtra Deputy Chief Minister Ajit Pawar. In a social media post, the President termed the untimely demise of Mr Pawar as an irreparable loss. Mr Modi noted that Mr Pawar was widely respected as a hardworking leader who remained at the forefront of serving the people of Maharashtra. Highlighting Mr Pawar's understanding of administrative.

**<><><>**

**GAURAV DP-I 28.01.2026**

**VP - LALA LAJPAT RAI**

Vice President C P Radhakrishnan today paid tributes to Punjab Kesari Lala Lajpat Rai on his birth anniversary. In a social media post the Vice President said that the nation remembers and honours the fearless

freedom fighter and national leader. Mr Radhakrishnan called Lala Lajpat Rai a visionary leader, social reformer, and educationist, who played a pivotal role in strengthening the spirit of nationalism and sacrificed his life for the freedom of India. He added that Lala Lajpat Rai's legacy of courage and commitment continues to guide the nation.

**<><>AKSHIT/SAMARTH/1110 HRS**

**SOUTH 24 PARGANAS**

The death toll in the devastating fire at Nazirabad in Narendrapur, South 24 Parganas, has risen to 11 following the recovery of three more bodies from the gutted warehouse. While police reports indicate that 14 families have filed missing persons diaries, local residents claim the number of missing individuals is significantly higher. Baruipur Police District SP Subhendra Kumar stated that the authorities will seek court permission today to conduct DNA testing for identification of the deceased. The State Government has announced an ex-gratia of 10 lakh rupees each for the families of the victims.